## కౌంటింగ్ రోజునా హింసకు

# వైసీపీ కుట్ర!

- పోస్టల్ బ్యాలెట్లను చెల్లకుండా చేసే పన్నాగం భగ్నం
- ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుపై రగడకు ప్లాన్
- లెక్కింపు నియమాల అమలులో రాజీ పడొద్దన్న చంద్రబాబు
- ఓటమికి సిద్ధమవుతూ వైసీపీ హింస గురించి మాట్లాడుతుందని వ్యాఖ్య



పోస్టల్ బ్యాలెట్ల విషయంలో పార్టీ శ్రేణులు చాలా అప్రమత్తంగా ఉండాలి. వైసీపీ చేస్తోన్న రాద్ధాంతం చూస్తుంటే.. రగడ సృష్టించే ఆలోచనతో ఉన్నట్టు కనిపిస్తోంది. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు నియమాల అమలులో పార్టీ ఏజెంట్లు ఎక్కడా రాజీ పడొద్దు.

– చంద్రబాబు మార్గనిర్దేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో జరిగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు తేదీ (జూన్ 4) సమీపిస్తున్న కొద్దీ మరింత కలవరానికి గురవుతున్న అధికార వైసీపీ.. ఘర్షణలు, హింసాత్మక ఘటనలకు కుట్ర పన్నుతున్నట్టు పక్కా సమాచారం. 13న జరిగిన పోలింగ్‌కు ముందే ఓటమి తథ్యమని తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మూకలు, పోలింగ్ రోజున పల్నాడు, రాయలసీమలోని పలు నియోజకవర్గాలతోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ హింసకు పాల్పడ్డాయి. పోలింగ్ సరళి ప్రకారం అధికార పార్టీకి భారీ ఓటమి తప్పదని మరింత స్పష్టంగా వెల్లడవటంతో.. ఇదే హింసాత్మక వైఖరిని ఓట్ల లెక్కింపు రోజూ అవలంబించాలని అధికార పార్టీ పన్నాగం చేస్తోంది.

### పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులో రగడకు ప్లాన్

ఈ ఎన్నికల్లో గతంలోకంటే భారీస్థాయిలో 5.4 లక్షల పోస్టల్‌బ్యాలెట్లు నమోదు కావటం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి శిబిరాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేసింది. వీలైనంతమేరకు పోస్టల్ బ్యాలెట్‌లను నిరర్థకం చేయటానికి కుట్ర పన్నింది. ఎన్నికల విధుల్లో ఉన్న తమ కనుసన్నల్లో నడిచే కొందరు అధికారుల ద్వారా కుట్ర అమలుకు ప్లాన్ వేసింది. ఈమేరకు.. పోస్టల్ బ్యాలెట్‌లు స్వీకరించే విధుల్లో ఉన్న కొంతమంది రిటర్నింగ్ అధికారులు, గెజిటెడ్ హెూదా కలిగిన ఇతర అధికారులు జగన్‌రెడ్డి ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు పనిచేసినట్లు సమాచారం.

ఎన్నికల నియమాల ప్రకారం ఎన్నికల విధుల్లో ఉండి పోస్టల్ బ్యాలెట్‌లు వినియోగించుకున్న రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఇచ్చిన డిక్లరేషన్‌పై ఒక గెజిటెడ్‌స్థాయి అధికారి సంతకం చేయాల్సివుంటుంది. పోస్టల్ బ్యాలెట్ వెనుక వైపు రిటర్నింగ్ అధికారి సంతకం చేయాలి. తమ సంతకాలతోపాటు తమ పేరు, పదవీ వివరాలు తెలిపే సీలు వేయాల్సి ఉంటుంది. కానీ.. జగన్ ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం తమ సంతకాలతోపాటు అధికారిక ముద్ర వేయకుండా పోస్టల్ బ్యాలెట్‌లను చెల్లనివిగా (ఇన్ వాలిడ్) చేసే ప్రయత్నం జరిగింది.

### తెదేపా అభ్యంతరం -ఎన్నికల సంఘం వివరణ

పోస్టల్ బ్యాలెట్‌లకు సంబంధించి వైసీపీ కుట్ర వివరాలను తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ఈ విషయాన్ని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) దృష్టికి తీసుకెళ్లింది. పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే ప్రక్రియలో భాగంగా.. ఉద్యోగులు తమ బాధ్యత అయిన డిక్లరేషన్ ఇవ్వటం, ఓటు వేయటం చేశారని.. తదనంతరం నియమాల మేరకు సంతకాలు చేసి, అధికారిక సీళ్లు వేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘం నియమించిన అధికారులదని, వారి ఉద్దేశ పూర్వక వైఫల్యాల ప్రాతిపదికన పోస్టల్ బ్యాలెట్‌లను చెల్లనివిగా ప్రకటించటం తప్పని తెదేపా గట్టిగా వాదించింది. ఈ విషయంపై తెదేపా నాయకులు పలుసార్లు సీఈఓను కలిశారు. గెజిటెడ్ ఆఫీసర్, రిటర్నింగ్ అధికారుల సీళ్లు లేనప్పటికి అటువంటి పోస్టల్ బ్యాలెట్‌లను లెక్కించాలని తెదేపా గట్టిగా డిమాండ్ చేసింది. ఈ డిమాండ్‌ను కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలన అనంతరం అంగీకరించి, ఆమేరకు సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జగన్ బృందం భారీ కుట్రకు తెరపడింది.

### వైసీపీ నోట.. ఘర్షణల మాట

పోస్టల్ బ్యాలెట్ల విషయంలో తమ కుట్ర భగ్నమైన వెంటనే.. గత మూడు రోజులుగా వైసీపీ నేతలు తమ అంతర్యాన్ని వెల్లడించుకుంటున్నారు. తెదేపా సూచన మేరకు ఈ విషయంలో తగు వివరణ ఇచ్చిన ఎన్నికల సంఘంపై అదే పనిగా ఆరోపణలు గుప్పిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్‌లకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చిన సవరణలు తీవ్ర ప్రమాదంతో కూడినవని హెచ్చరిస్తున్నారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే అమలయ్యేలా ఇచ్చిన సవరణలపై పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు సమయంలో ఎన్నికల ఏజెంట్లు/ కౌంటింగ్ ఏజెంట్లు తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తే అవకాశం ఉందని, ఇవి ఘర్షణలకు దారి తీయవచ్చని పలువురు వైసీపీ అగ్రనేతలు బహిరంగంగా హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాలు హింసకు దారితీయొచ్చని వైసీపీ నేతలు స్పష్టమైన సంకేతాలిస్తున్నారు. తద్వారా.. పోలింగ్ రోజున జరిగిన హింసాత్మక ఘటనలు తిరిగి ఓట్ల లెక్కింపు రోజున చెలరేగే అవకాశం ఉందని వారు స్పష్టం చేస్తున్నారు.

### భయమెందుకు?

ఎన్నికల్లో ప్రతి పౌరుడు తమ పవిత్రమైన ఓటు హక్కును వినియోగించుకోవటానికి సహకరించటం ఎన్నికల యంత్రాంగం, రాజకీయ పార్టీల ప్రధాన బాధ్యత. ఇందుకు విరుద్ధంగా.. అధికార వైసీపీ ఎన్నికల విధుల్లోని ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్లను చెల్లనివిగా చేయటానికి ఎందుకు కుట్ర పన్నింది? గత ఐదేళ్లుగా అనాలోచిత నిర్ణయాలతో లక్షల సంఖ్యలో ఉన్న ఉద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం వారి ఓటింగ్ హక్కును హరించటానికి దిగజారటం దారుణమని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహం వెల్లడౌతోంది. నిబంధనల పరిమితులకు లోబడి ఉద్యోగుల ఓటింగ్ హక్కును కాపాడటానికి ప్రయత్నించాల్సిన అధికార వైసీపీ అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించటం ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఓటమికి స్పష్టమైన సంకేతమని పరిశీలకుల నిశ్చితాభిప్రాయం.

### పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపుపై రాజీ పడొద్దు: చంద్రబాబు

విదేశీ యాత్ర నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు వెంటనే పార్టీ నేతలతో ఎన్నికల లెక్కింపుకు సంబంధించిన విషయాలపై సమీక్షించారు. ముఖ్యంగా.. ఈ ఎన్నికల్లో భారీగా నమోదైన పోస్టల్ బ్యాలెట్ల ప్రాధాన్యత దృష్ట్యా ఈ విషయంపై చర్చించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు టేబుళ్ల ఏర్పాటుపై ఆరా తీశారు.

కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రతి 500 పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుకు ఒక టేబుల్‌ను ఏర్పాటు చేయాల్సివుండగా రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం ఆమేరకు వేయటంలేదని పార్టీ నాయకులు చంద్రబాబుకు తెలిపారు. బుధవారం మధ్యాహ్నానికి మొత్తం 1,081 టేబుళ్లు ఏర్పాటు వేయాల్సి ఉండగా కేవలం 633 మాత్రమే ఏర్పాటు వేశారని తెలుసుకున్న చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై దృష్టిసారించి అవసరాల మేరకు టేబుళ్లను ఏర్పాటు చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ అంశంపై గురువారం మరోసారి సమీక్షిస్తామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం నడుచుకునేలా చూడాలని.. అలాకాకుండా వారి దయాదాక్షిణ్యాల కోసం ప్రాకులాడుతున్నట్లు పార్టీ యంత్రాంగం వ్యవహరించకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు.

### ఓటమికి సిద్ధమౌతున్న వైసీపీ

పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చిన వివరణలపై అధికార వైసీపీ నేతల వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ వివరణలు కౌంటింగ్ రోజున ఘర్షణలు, హింసకు దారితీయొచ్చన్న వైసీపీ నేతల వ్యాఖ్యల ద్వారా అధికార పార్టీ ఈ ఎన్నికల్లో అనివార్యమైన ఓటమికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోందని తెదేపా అధినేత వివరించారు. ఈ ఎన్నికల్లో జగన్‌రెడ్డి పార్టీ పలు దారుణాలకు పాల్పడిందని, వారి పాపం పండే రోజు దగ్గరకొచ్చిందని చంద్రబాబు అన్నారు. ఓట్ల లెక్కింపు రోజున వైసీపీ నేతలు గొడవలు సృష్టించే అవకాశముందని ఆయన అన్నారు. వైసీపీ నేతల హింసాత్మక భాష, ఓట్ల లెక్కింపును అడ్డుకునే కుట్ర, పోలింగ్ రోజు నుండి జరిగిన హింసాత్మక సంఘటనల వివరాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు.

---

# రుణం తీర్చుకుంటా!

- పార్టీ కోసం కష్టపడిన వాళ్లను గుర్తుపెట్టుకుంటా
- బూత్ లెవల్ నాయకులకూ తగిన గుర్తింపు
- తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో జరిగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో తెదేపా -భాజపా - జనసేన కూటమి భారీ విజయం తథ్యమని, జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు అనంతరం తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని సర్వత్రా అభిప్రాయం వ్యక్తమౌతోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఈ ఎన్నికల్లో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి పార్టీ విజయం కోసం కష్టించిన వారికి తగు గుర్తింపు ఇస్తామని బుధవారం ప్రకటించారు. పార్టీ నాయకులతో ఓట్ల లెక్కింపు విషయాలకు సంబంధించి సమీక్ష జరిపారు. అనంతరం, ఎన్నికలలో కష్టించి పనిచేసిన పార్టీ నాయకులు, శ్రేణులను తగువిధంగా గుర్తించి, గౌరవించే విషయంపై ఉద్విగ్నంగా మాట్లాడారు.

### శ్రేణులే పార్టీకి సర్వస్వం

నాలుగు దశాబ్దాలకు పైగా ఆటు పోట్లను అధిగమించి తెదేపా ముందుకు సాగటానికి అంకిత భావం, నిబద్ధత, ధైర్యంతో నిండిన పార్టీ శ్రేణులే ప్రధాన కారణమని చంద్రబాబు శ్లాఘించారు. పార్టీ శ్రేణులు అన్ని ఇబ్బందులు ఓర్చుకొని పార్టీ భారాన్ని మోస్తేనే నాయకులు ఎన్నికల్లో గెలవగలుగుతారని అన్నారు. గతంలో కొన్ని సందర్భాల్లో ఉమ్మడి, నవ్యాంధ్ర అభివృద్ధి లక్ష్యాల దృష్ట్యా పార్టీ శ్రేణులపట్ల తగినంత దృష్టి పెట్టలేకపోయామని, దానివలన కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నామని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఈ అనుభవాల దృష్ట్యా ఈసారి వారి సంక్షేమం, అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ పెడతామని, దీనికోసం కొన్ని వినూత్న ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. కొన్ని కారణాల వలన కొంతమంది నాయకులు అటు ఇటు పోయినా, పార్టీని నిరంతరం అంటిపెట్టుకొని ఉండేది పార్టీ కార్యకర్తలేనని.. అటు వంటి వారికి పూర్తి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ యంత్రాంగం అభ్యర్థుల ఎంపిక వంటి కొన్ని



విషయాల్లో కొంతమేరకు వినూత్నంగా నిర్ణయాలు తీసుకుంటూ పనిచేసిందని, దీని ఫలితాలను ఓట్ల లెక్కింపు తరువాత సమీక్షిస్తామని.. ఆ మేరకు వివిధ స్థాయిల్లో పార్టీ నాయకులు, శ్రేణులను తగువిధంగా గౌరవిస్తామని చెప్పారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం పార్టీ కోసం కృషి చేసిన బూత్‌స్థాయి నాయకులు, శ్రేణులకు సముచిత అవకాశాలు కల్పిస్తామని తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# గెలుపు మనదే!

- వైసీపీకి 35 సీట్లు కూడా రాకపోవచ్చు
- ఫ్రస్టేషన్‌తో హింసకు దిగే అవకాశముంది
- కౌంటింగ్ రోజున అప్రత్తంగా ఉండాలి
- విదేశీ టూర్ ముగించి వచ్చిన చంద్రబాబు
- పార్టీ నేతలకు అగ్రనేత దిశానిర్దేశం





హైదరాబాద్ (చైతన్య రథం): పోలింగ్ అనంతరం విదేశీ పర్యటనేకు వెళ్లిన తెలుగుదేశం జాతీయాధ్యక్షుడు చంద్రబాబు బుధవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్నారు. విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన పార్టీ చీఫ్‌ను.. సీనియర్ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల తదనంతర పరిణామాలపై గంటన్నరపాటు నేతలు చర్చించారు. ఎలక్షనీరింగ్ బాగా చేశారని, నేతలు, కార్యకర్తలు శక్తికిమించి కష్టపడ్డారని చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు. రాష్ట్రంలో మనమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నామని బాబు ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ అనంతరం గెలుపోటములపై టీడీపీ అగ్రనేత స్పందించడం ఇదే ప్రథమం. 'పార్టీ శ్రేణుల పనితీరు పూర్తి సంతృప్తినిచ్చింది. పవన్‌కల్యాణ్ ఇచ్చిన మాటకు కట్టుబడి సంపూర్ణ సహకారం అందించారు. భాజపాతో పొత్తు కూడా మన గెలుపునకు బాటవేసింది. ఓటమి భయంతో వైసీపీ ఎన్నికల హింసకు పాల్పడింది. దాడులకు ప్రణాళికలు రచించి.. తెదేపాపై విషప్రచారానికి దిగింది. మాచర్ల, తాడిపత్రి మాదిరిగానే రాష్ట్రమంతా హింసను ప్రేరేపించాలని చూశారు. వైసీపీ కుట్రలను ఎప్పటికప్పుడు దీటుగా ఎదుర్కొనడంతో వాళ్లకు భంగపాటు తప్పలేదు. కౌంటింగ్ రోజూ అల్లర్లు సృష్టించేందుకు వైసీపీ యత్నిస్తోంది. ఇప్పటి వరకూ పడిన కష్టం ఒకెత్తు. కౌంటింగ్ రోజున పడే కష్టం మరోఎత్తు. జూన్ 4, కౌంటింగ్ రోజున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. వైకాపా ఓటమిని అంగీకరించిందనేందుకు హింసవైపు మళ్లుతుండటమే పెద్ద ఉదాహరణ. పోలింగ్ సరళి చూస్తే వైకాపాకు 35 సీట్లు కూడా వచ్చేటట్టు లేవు' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## బ్యాంకు ఖాతాలకే పింఛన్లు

ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ◆ వృద్ధ పింఛనుదారులు బెంబేలు



అమరావతి (చైతన్య రథం): ఈసారీ పింఛనుదారులను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం కనికరించలేదు. బ్యాంకు ఖాతాలకే పింఛన్లు జమ చేస్తున్నామని కనికరంలేని ప్రకటనే విడుదల చేసింది. జూన్ నెలకు సంబంధించి సామాజిక భద్రతా పింఛన్ల సొమ్మును విడుదల చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. 65,30,808 మంది పింఛనుదారులకు రూ.1,939.35 కోట్ల రూపాయలు విడుదల చేసినట్టు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ వెల్లడించారు. జూన్ 1న నగదు బదిలీ ద్వారా 47,74,733 మంది బ్యాంకు ఖాతాలకు పింఛను సొమ్ము జమ చేస్తామన్నారు. జూన్ 1 నుంచి 5 వరకు ఇంటింటికీ వెళ్లి 17,50,105 మంది లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ పింఛన్లు పంపిణీ చేయాలని ఈమేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛను నగదు ఇచ్చే అవకాశం ఉన్నా పింఛనుదారులను ఇళ్లనుంచి బయటకు రప్పించి ఏప్రిల్ 1న గ్రామ, వార్డు సచివాలయాల్లో పంపిణీ చేసింది. మేలో బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేసి వారిని మరింత ఇబ్బందులు పెట్టింది. ఇప్పుడూ అదే విధానాన్ని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

బాపట్ల జిల్లాలో విషాదం...

## నలుగురు యువకులు గల్లంతు

ఇద్దరి మృతదేహాలు లభ్యం... మరో ఇద్దరి కోసం గాలింపు



బాపట్ల (చైతన్యరథం): బాపట్ల శివారు నల్లమడ వాగులో ఈత కొట్టడానికి వెళ్లి నలుగురు యువకులు గల్లంతయ్యారు. స్నానం కోసం నదిలోని దిగి కొట్టుకుపోయారు. వేసవి నుంచి ఉపశమనం పొందడం కోసం హైదరాబాద్ నుంచి సూర్యలంక బీచ్‌కు వచ్చినట్లు యువకుల తల్లిదండ్రులు తెలిపారు. బుధవారం ఉదయం పర్యటక కేంద్రం సూర్యలంక బీచ్‌కు వచ్చిన వారు తిరుగు ప్రయాణంలో నల్లమడ వాగులో స్నానానికి దిగారు. తొలుత ప్రవాహ ఉధృతికి ఒకరు కొట్టుకుని పోయారు. అతడిని రక్షించే క్రమంలో మిగతా ముగ్గురు గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. తమ బిడ్డలను ఎలాగైనా రక్షించాలని పోలీసులను యువకుల తల్లిదండ్రులు ప్రాధేయపడ్డారు. గల్లంతైన వారికోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన వారు హైదరాబాద్‌కు చెందిన సన్నీ, సునీల్, గిరి, నందుగా గుర్తించారు. గల్లంతయిన వారిలో ఇద్దరు మృతదేహాలు బయటపడ్డాయి. అగ్నిమాపక సిబ్బంది గాలింపు చేపట్టి ఇద్దరి మృతదేహాలను వెలికితీసింది. వీరంతా హైదరాబాద్లోని కూకట్పల్లికి చెందిన వారిగా గుర్తించారు. పొన్నూరు మండలం మునిపల్లెలో బంధువుల ఇంటికి వచ్చారు. అక్కడి నుంచి 12 మంది కలిసి వాహనంలో బాపట్ల సమీపంలోని సూర్యలంక సముద్ర తీరానికి బయలుదేరారు. మార్గమధ్యలో నల్లమడ కాలువ వద్ద ఆగారు. ముందుగా సునీల్, సన్నీ కాలవలోకి దిగి నీటిలో మునిగారు. వారు కేకలు వేయగా మరో నలుగురు కాపాడేందుకు కాలవలోకి దిగారు. వీరిలో ఇద్దరు వెంటనే ఒడ్డుకు చేరుకున్నారు. మిగతా నలుగురు గల్లంతయ్యారు. విషయం తెలుసుకున్న బాపట్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానిక మత్స్యకారులతో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. సునీల్తో పాటు ఆయన కుమారుడు సన్నీ



మృతదేహాలు బయటపడ్డాయి. ఆ రెండు మృతదేహాలు పడవ ద్వారా ఒడ్డుకు చేర్చారు. కిరణ్, నందు అనే ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. తమ బిడ్డలను ఎలాగైనా రక్షించాలని పోలీసులను యువకుల తల్లిదండ్రులు ప్రాధేయపడ్డారు. ఆ యువకుల కుటుంబ సభ్యుల రోదనలతో ఆ ప్రాంతంలో విషాదం అలముకుంది.

# లెక్కింపు జాగ్రత్త!

◆ ఎలాంటి హింసకూ తావివ్వొద్దు ◆ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున తలెత్తిన ఎన్నికల హింస అనుభవాల నేపథ్యంలో ఓట్ల లెక్కింపునకు కేంద్ర ఎన్నికల సంఘం అత్యంత జాగరూకత చర్యలు తీసుకుంటోంది. ఏపీలో ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి హింసాత్మక ఘటనలకూ తావులేకుండా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఢిల్లీ నుంచి ఈసీ ఉన్నతాధికారులు పలుమార్లు సమీక్షలు నిర్వహిస్తున్నారు. సీఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టేలా కేంద్ర ఎన్నికల కమిషన్ లోని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ బుధవారం సమీక్ష నిర్వహించారు. త్వరితగతిన కచ్చితమైన ఫలితాల ప్రకటనకు, శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా ఇప్పటి వరకూ చేసిన ఏర్పాట్లపై ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఆరా తీశారు. సమావేశానికి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్‌కుమార్ మీనా, రాష్ట్ర పోలీసు నోడల్ అధికారి ఏడీజీ శంకబ్రత బాగ్చి సహా అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు హాజరయ్యారు. కౌంటింగ్ కేంద్రాల వద్దకు ఇతరులను అనుమతించొద్దని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు స్పష్టం చేశారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్ విధానం, భద్రతా వ్యవస్థలో లోపాలు లేకుండా చూసుకోవాలని తేల్చి చెప్పారు. ఎలాంటి హింసాత్మక ఘటనలూ జరిగేందుకు వీల్లేదని ఎస్పీలను గట్టిగా ఆదేశించారు. ప్రత్యేకించి పల్నాడు సహా రాయలసీమ జిల్లాల్లోని కొన్నిచోట్ల ఎన్నికల అనంతరం హింస చెలరేగిన నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### ఏర్పాట్లు పూర్తి చేశాం...: మీనా

ఏపీలో ఓట్ల లెక్కింపుపై నియోజకవర్గాల వారీగా ఏర్పాట్లను ఏపీ సీఈవో ముకేష్‌కుమార్ మీనా వివరించారు. జూన్ 4న ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఆరోజు రాత్రి 8-9 గంటల మధ్య తుది ఫలితాలు ప్రకటించగలమని అంచనా వేస్తున్నట్టు చెప్పారు. మొత్తం 175 స్థానాల్లో 111 అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ 20 రౌండ్లలోపు, 61 నియోజకవర్గాల్లో 21నుంచి 24 రౌండ్లలోపు, మిగిలిన 3 నియోజకవర్గాల్లో 25 రౌండ్లకు పైబడి ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. 111 నియోజకవర్గాల ఫలితాలు మధ్యాహ్నం 2 గంటల్లోపు, 61 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల్లోపు, మిగిలిన 3 నియోజకవర్గాల ఫలితాలు సాయంత్రం 6 గంటల్లోపు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే అవకాశం ఉందని సీఈవో ముకేష్‌కుమార్ మీనా వివరించారు.



## చంద్రబాబు సీఎం కావాలంటూ ఇసుకలో మోకాళ్లపై నడిచిన యువకులు

తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుతూ రాజధాని అమరావతికి చెందిన యువ రైతులు వినూత్న రీతిలో ప్రార్థనలు నిర్వహించారు. తమిళనాడు వేలాంగిణిమాతను మండుటెండలో ఇసుకపై మోకాళ్లతో నడుచుకుంటూ వెళ్లి దర్శించుకున్నారు. అమరావతి బతకాలంటే చంద్రబాబు సీఎం కావాలని వారు ఆకాంక్షించారు.

# అల్లాడిన ఢిల్లీ

దేశ రాజధానిలో భగభగలు

మంగేష్‌పూర్‌లో 52.3 డిగ్రీల సెల్సియస్



ఢిల్లీ (చైతన్య రథం): ఈశాన్య భారతం భానుడి ఉగ్రరూపానికి అల్లాడిపోతోంది. దేశ రాజధాని ఢిల్లీవాసులు బుధవారం భానుడి విశ్వరూపాన్ని చవిచూశారు. ఢిల్లీలో బుధవారం రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గతంలో ఎన్నడూలేనంతగా బుధవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో మంగేష్‌పుర్ ప్రాంతంలో 52.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు నమోదైన ఉష్ణోగ్రతల్లో ఇదే అత్యధికమని వాతావరణ శాఖ అధికార్లు చెప్తున్నారు. మంగళవారం నార్త్ వెస్ట్ ఢిల్లీ ప్రాంతంలో 49.9 డిగ్రీలుగా నమోదుకాగా.. మరుసటిరోజే ఉష్ణోగ్రతలు మరింతగా పెరగడంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. ఎండల తీవ్రత నుంచి ఉపశమనానికి ప్రజలు ఎక్కువగా ఏసీలు వినియోగించడంతో ఢిల్లీలో విద్యుత్ డిమాండు 8,302 మెగావాట్లకు చేరిందని అధికారులు వెల్లడించారు. ఇంత భారీ డిమాండ్ కూడా ఇదే అత్యధికమని అంటున్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# దేవుడే దిగిరావాలి!

[illegible]

## మాటకు మాట



**ప్రత్యర్థి ఏజెంట్లతో వైసీపీ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి: సజ్జల రామకృష్ణారెడ్డి**



[illegible]

# మరో.. ఆరు రోజులే!!

[illegible]

-విజయప్రసాద్

[illegible]

## ప్రతి నియోజకవర్గానికీ ఒక కౌంటింగ్ అబ్జర్వర్ ఉండాలి

- 81 నియోజకవర్గాలకు ఒక్కొక్కరు చొప్పున నియామకం
- 94 నియోజకవర్గాలకు 41మందే అబ్జర్వర్లు?
- ఒక్కొక్కరికి 2 నుంచి 4 సెగ్మెంట్ల పర్యవేక్షణ
- సమస్యాత్మక స్థానాల్లోనూ అదే పరిస్థితి..
- ఈసీ పునరాలోచన చేయాలని తెదేపా డిమాండ్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపులో కౌంటింగ్ అబ్జర్వర్లదే ప్రధాన పాత్ర ఉంటుంది. [illegible]

**కౌంటింగ్ అబ్జర్వర్లను కేటాయించకపోయిన వివిధ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పర్యవేక్షణ బాధ్యతలు:**

[illegible]

# వైసీపీవి చేతగాని మాటలు!

- పోస్టల్ బ్యాలెట్లను రాద్ధాంతం చేసే కుట్ర
- తెదేపాకు భారీ పోలింగును జీర్ణించుకోలేకే..
- తప్పుడు ఫిర్యాదులను సహించేది లేదు..
- 4నాటి ఫలితాలతో వైసీపీ క్యాన్సర్ వదిలిపోతుంది
- తెదేపా ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు



అమరావతి (చైతన్యరథం): పోస్టల్ బ్యాలెట్లపై ఎన్నికల కమిషన్ ఇచ్చిన సర్క్యులర్‌పై వైసీపీ చేతగాని మాటలు మాట్లాడుతోందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు ధ్వజమెత్తారు. [illegible]

... A postal ballet can't be rejected nearly on the down the attesting officer has not put on seal on the declaration in form 13 (A). If the attesting Officer has given all relevant details regard with his name, designation on that form ... [illegible]

[illegible] Postal Ballet shall be rejected with out opening it's inner cover 13(B), is a declaration has not been duly signed by Elector or has not been attested by officer component to do so or otherwise substance defective ... [illegible]

---

- లెక్కింపు ప్రక్రియపై తెదేపా దృష్టి
- 31న ప్రధాన ఎన్నికల ఏజెంట్లకు శిక్షణ
- 1న జోన్లవారీ కౌంటింగ్ ఏజెంట్లకు..
- తెదేపా అధినేత చంద్రబాబు ఆదేశం
- కౌంటింగ్ రోజు శ్రమ కీలకమని వ్యాఖ్య

# పోస్టల్ బ్యాలెట్లు కీలకం!




అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో జరిగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో భారీగా నమోదైన పోస్టల్ బ్యాలెట్లు కీలకంగా మారడంతో, ఆ ఓట్ల లెక్కింపుపై తెలుగుదేశం పార్టీ దృష్టి సారించింది. [illegible]

**ఓట్ల లెక్కింపు రోజు చేసే శ్రమ చాలా ముఖ్యం**

[illegible]



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## లెక్కింపు జాగ్రత్త!

- ఎలాంటి హింసకూ తావివ్వొద్దు
- కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం

3





## గెలుపు మనదే!

గెలుపు మనదేనని టీడీపీ అగ్రనేత తొలిసారి ప్రకటించారు. ఫారిన్ టూర్ ముగించుకుని బుధవారం ఉదయం హైదరాబాద్ చేరుకున్న తెదేపా అధినేత.. సార్వత్రిక ఎన్నికల జయాపజయాలపై స్పందించడం ఇదే తొలిసారి. పోలింగ్ పర్వం వరకూ పార్టీ శ్రేణుల కృషిని అభినందిస్తూనే.. కౌంటింగ్‌లో అప్రమత్తం కావాలన్నారు. పవన్‌కల్యాణ్ సంపూర్ణ సహకారం, కమలంతో పొత్తు -కూటమికి కలిసొచ్చిన విషయాలన్నారు. హైదరాబాద్ చేరుకున్న చంద్రబాబును పార్టీ సీనియర్లు మర్యాద పూర్వకంగా కలుసుకుని.. ఆహ్వానం పలికారు.

- వివరాలు 3 లో..

## కౌంటింగ్ రోజూ..
# హింసకు వైసీపీ కుట్ర!

- పోస్టల్ బ్యాలెట్లను చెల్లకుండా చేసే వైసీపీ కుట్ర భగ్నం
- ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుపై రగడకు ప్లాన్
- లెక్కింపు నియమాల అమలులో రాజీ పడొద్దన్న చంద్రబాబు
- ఓటమికి సిద్ధమౌతూ వైసీపీ హింస గురించి మాట్లాడుతుందని వ్యాఖ్య

ఓటమి ఫ్రస్ట్రేషన్‌తో పోలింగ్ సమయంలో హింసను ప్రేరేపించిన వైసీపీ.. కౌంటింగ్ సమయంలోనూ ఘర్షణలు, హింసాత్మక ఘటనలకు కుట్ర పన్నుతున్నట్టు పక్కా సమాచారం. 13న జరిగిన పోలింగ్ సమయంలో సీఎం జగన్‌రెడ్డి మూకలు పల్నాడు, రాయలసీమలోని పలు నియోజకవర్గాలతోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ హింసకు తెగబడ్డారు. పోటెత్తిన ఓటర్లు వైసీపీకి వ్యతిరేకంగా ఓట్లేస్తున్నట్టు స్పష్టమవ్వడంతో.. హింసను ప్రేరేపించి భారీ పోలింగును అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది వైసీపీ. అనుకున్న పన్నాగం పారకపోవడంతో... అదే హింసాత్మక వైఖరిని ఓట్ల లెక్కింపు రోజూ అవలంభించాలని పాలకపక్షం పన్నాగం పన్నుతుందన్నది విశ్వసనీయ సమాచారం. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులోనూ రగడను సృష్టించి.. వీలైనంతమేర పోస్టల్ బ్యాలెట్లను నిరర్థకం చేయడానికి వైసీపీ కుట్ర పన్నుతున్నట్టు తెలుస్తోంది.

- పూర్తి కథనం 2లో..

## పొలిటికల్ పెన్‌కౌంటర్



ఈవీఎం విధ్వంసం సహా హత్యాయత్నం కేసుల్లో హైకోర్టునుంచి రక్షణ తెచ్చుకున్న ఎమ్మెల్యే పిన్నెల్లి ఎట్టకేలకు బయటికొచ్చాడు. సీఎం జగన్ అండ చూసుకుని పిన్నెల్లి ప్రదర్శించిన పైశాచికత్వానికి అక్షరరూపమిచ్చిన తెలుగుదేశం పార్టీ.. ఓ పుస్తకాన్ని విడుదల చేసి పిన్నెల్లి రాక్షసత్వాన్ని బట్టబయలు చేసింది.

జనస్వామ్యం గొంతునొక్కె
జరాసంధ పిన్నెల్లి..!
కలుగులోంచి బయటికొచ్చె
పరారైన 'కాట్రవల్లి'!!

మాచర్లను చెరబట్టెను
నీలిరంగు ఊసరవెల్లి!
అక్షరాల పుటలకెక్కె
'పైశాచిక' పిన్నెల్లి!!

జగనాసుర తమ్ముడిపై
పగబట్టెను జనమంతా!
ఓటుతోన మట్టుబెట్టి
గెలిచెనుగా.. ఊరంతా!!

దెబ్బమీద ఎదురుదెబ్బ
తగులుతుంటె.. తాళలేక
ముషిముషిగా నవ్వుతోంది
ఫ్యానుపార్టి.. ఏడ్వలేక!!

-మహాదేవ

## జగన్ అండతోనే
# పిన్నెల్లి పైశాచికత్వం!

- పేట్రేగిన వైసీపీ మూకలకు త్వరలోనే బుద్ధి చెప్తాం
- మాచర్ల ప్రజల చేతిలోనే ఎమ్మెల్యేకి బడితపూజ
- దుర్మార్గుడిని మాచర్ల నుంచి బహిష్కరించాలి
- పుస్తకావిష్కరణలో టీడీపీ నేతలు ఘాటు వ్యాఖ్యలు

4



## మరో.. ఆరురోజులే!

- కౌంటింగ్‌కు పార్టీలు, వ్యవస్థలు సమాయత్తం
- 'సార్వత్రిక' ఫలితాలపై సర్వత్రా అమితాసక్తి
- హింసకు చెక్ పెట్టే చర్యల్లో ఈసీ నిమగ్నం
- భారీగా కేంద్ర బలగాలను మోహరించే యోచన

- వివరాలు 5 లో..

# రుణం తీర్చుకుంటా!

- పార్టీ కోసం కష్టపడిన వాళ్లను గుర్తుపెట్టుకుంటా
- బూత్ లెవల్ నాయకులకూ తగిన గుర్తింపు
- తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టీకరణ

2

నాలుగు దశాబ్దాలకు పైగా ఆటు పోట్లను అధిగమించి తెదేపా ముందుకు సాగటానికి అంకితభావం, నిబద్ధత, ధైర్యంతో నిండిన పార్టీ శ్రేణులే ప్రధాన కారణం. పార్టీ శ్రేణులు అన్ని ఇబ్బందులు ఓర్చుకొని భారాన్ని మోస్తేనే నాయకులు ఎన్నికల్లో గెలవగలుగుతారు. పార్టీని నిరంతరం అంటిపెట్టుకొని ఉండేది కార్యకర్తలే. అటువంటి వారికి పూర్తి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరినీ, బూత్‌స్థాయి నాయకులు, శ్రేణులకు సముచిత అవకాశాలు కల్పించి రుణం తీర్చుకుంటాను.

- తెదేపా అధినేత చంద్రబాబు

## బ్యాంకు ఖాతాలకే పింఛన్లు

- ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం
- వృద్ధ పింఛనుదారులు బెంబేలు

3

